క్లుప్తంగా

ప్రభుత్వ సీఎస్‌ను కలిసిన ఎమ్మెల్యే



శాంతకుమారికి పుష్పగుచ్ఛం అందిస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నారాయణఖేడ్: రాష్ట్ర ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శిగా నియమితులైన ప్రథమ మహిళ శాంతకుమారిని గురువారం హైదరాబాద్‌లోని ఆమె కార్యాలయంలో ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రం మరింత అభివృద్ధి, సంక్షేమ పథంలో దూసుకువెళ్లేందుకు కృషిచేయాలని ఆయన కోరారు.

ఆలయానికి 35 కిలోల ఇత్తడి దీపం బహూకరణ



నర్సింహులు కుటుంబీకులను సన్మానిస్తున్న ఆలయకమిటీ

నారాయణఖేడ్: శ్రీ షిరిడి సాయిబాబ ఆలయానికి అయ్యప్ప గురుస్వామి, ఖేడ్ మండల ఆర్య వైశ్య సంఘం ఉపాధ్యక్షుడు కోటగిరి నర్సింహులు గుప్తా 35కిలోల దీపాన్ని బహూకరించారు. నర్సింహులు సోదరుడి కుమారుడైన శైలేష్ జన్మదినం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ బాధ్యులు మునిగాల మాణిక్‌ప్రభు గుప్తా, యేసురెడ్డి, టి.వీరయ్య, కౌన్సిలర్ వివేకానంద్, దారం చిన్నలక్ష్మణ్, రామాలయకమిటీ చైర్మన్ ముత్యపు హన్మాండ్లు, మాజీ చైర్మన్ గున్నాల నర్సింహులు, దారం వీరేశలింగం నర్సింహులు కుటుంబీకులను శాలువా కప్పి సన్మానించారు.

సీసీ రోడ్ల నిర్మాణానికి స్థల పరిశీలన



సీసీ రోడ్డు నిర్మించే ప్రాంతాన్ని పరిశీలిస్తున్న అధికారులు

నారాయణఖేడ్: సీసీ రోడ్ల నిర్మాణం కోసం గురువారం మున్సిపల్ చైర్‌పర్సన్ రుబీనా నజీబ్‌తో పాటు అధికారులు స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖేడ్ మున్సిపాలిటీ పరిధిలోని పలు కాలనీల్లో ప్రత్యేక అభివృద్ధి నిధులతో సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో శానిటరీ అధికారి శ్రీనివాస్, వర్క్‌ఇన్‌స్పెక్టర్ క్రాంతి, సబ్ ఇంజినీరు భాస్కర్, బీఆర్ఎస్ నాయకులు కోటగిరి సత్యనారాయణ పాల్గొన్నారు.

రజక సంఘం కేలండర్ ఆవిష్కరణ



కేలండర్ ఆవిష్కరిస్తున్న ఎస్‌ఐ ఏడుకొండలు

రాయికోడ్(అందోల్): రాయికోడ్ పోలీస్ స్టేషన్, తహసీల్దార్ కార్యాలయంలో వీరభద్రేశ్వర రజక సంఘం నాయకుల ఆధ్వర్యంలో తహసీల్దార్ ప్రభులు, ఎస్‌ఐ ఏడుకొండలు కేలండర్‌ను గురువారం ఆవిష్కరించారు.

అనాథ పిల్లలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

జహీరాబాద్: అనాథ పిల్లలకు ప్రభుత్వం ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని ఎమ్మార్‌పీఎస్ నాయకులు కోరారు. గురువారం ఎమ్మెల్యే కె.మాణిక్‌రావుకు వినతి పత్రం ఇచ్చారు. అనాథ పిల్లల పరిస్థితి దయనీయంగా ఉందన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో మహాజన సోషలిస్టు పార్టీ నాయకులు అబ్రహం మాదిగ, జైరాజ్, మధు, ప్రసాద్, అలిగెరాజు, సుకుమార్, పరశురాం, రాజు పాల్గొన్నారు.

'అర్థమయ్యే విధంగా బోధించాలి'

మునిపల్లి(అందోల్): విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధించాలని ఎంఈఓ దశరథ్ ఉపాధ్యాయులను కోరారు. మునిపల్లి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలు మధురిమ విద్యార్థులకు క్లుప్తంగా అక్షరాలు అర్థమయ్యేందుకు ఫ్లెక్సీలు, బోర్డులను తన స్వంత డబ్బులతో పాఠశాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీరామ్, కవిత, అరుణ, కుమారి, ఆఫ్సన్ రోహిలు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి



పటాన్‌చెరు టౌన్: కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ శరత్

పటాన్‌చెరు టౌన్: 18 సంవత్సరాలు పైబడిన వారు కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ శరత్ అన్నారు. పటాన్‌చెరు, చిట్కుల్, రుద్రారం గ్రామంలో అదనపు కలెక్టర్ రాజార్షిషా, డీఆర్‌డీఓ శ్రీనివాస్ రావుతో కలిసి కంటి వెలుగు శిబిరంను సందర్శించారు. సిబ్బంది పనితీరుపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుధీర్ రెడ్డి, ఎంపీడీవో బన్సీలాల్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

పుల్‌కల్(అందోల్): పుల్‌కల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం గొంగ్లూర్ తండాలో ఎంపీపీ పట్లోల్ల చైతన్య రెడ్డి కంటి వెలుగు ప్రారంభించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మధులత, పీహెచ్‌సీ డాక్టర్ సాయికిరణ్, రైతు బంధు అధ్యక్షుడు నర్సింహారెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాస్ చారి, పీఏసీఎస్ డైరెక్టర్ మహేశ్‌బాబు, సర్పంచ్‌లు శ్రావణ్ కుమార్, వాలీ పాల్గొన్నారు.

జోగిపేట(అందోల్): జీవితాల్లో వెలుగు నింపే పథకమే కంటి వెలుగని అందోలు ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ అన్నారు. జోగిపేటలోని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన శిబిరాన్ని ఆయన సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని 9 మండలాలు, మున్సిపాలిటీల్లో రెండో విడత ప్రారంభించారన్నారు. మున్సిపల్ చైర్మన్ జి.మల్లయ్య, వైస్ చైర్మన్ ప్రవీణ్‌కుమార్, కమిషనర్ రవిబాబు, కౌన్సిలర్ దుర్గేష్, చందర్ నాయక్, నాగరత్నంగౌడ్, రవీందర్‌గౌడ్ పాల్గొన్నారు.

న్యాల్‌కల్(జహీరాబాద్): రెండో విడత కంటి వెలుగుకు విశేష స్పందన లభించింది. న్యాల్‌కల్‌లో జెడ్పీటీసీ సభ్యురాలు స్వప్న భాస్కర్ ప్రారంభించారు. రుక్మాపూర్‌లో డిప్యూటీ డీఎంహెచ్‌ఓ శంకర్ కంటివెలుగును పరిశీలించారు. ఆయన సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ డీఎల్‌పీఓ రాఘవారావు, ఎంపీపీ అధ్యక్షురాలు అంజమ్మ, ఎంపీడీఓ వెంకట్‌రెడ్డి, హద్నూర్ ఎస్‌ఐ వినయ్‌కుమార్, నర్సింహారెడ్డి, విజయలక్ష్మి, వెంకట్, రత్నం, శివశంకరయ్యస్వామి, వైద్యులు స్వేతప్రియ పాల్గొన్నారు.

రాయికోడ్(అందోల్): జెడ్పీటీసీ సభ్యుడు మల్లికార్జున్ పాటిల్ రాయికోడ్‌లోని గ్రామ పంచాయతీలో మండల ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి కంటి వెలుగు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కేధారినాథ్ పాటిల్, ఎంపీపీ మమతఅశోక్, మండల ప్రత్యేకాధికారి జగదీష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బసవరాజ్ పాటిల్, మాజీ డీసీఎంఎస్ చైర్మెన్ సిద్ధప్ప పాటిల్, ఎంపీడీఓ వెంకటేశం, ఎస్‌ఐ ఏడుకొండలు, డాక్టర్ శ్రవణ్, ఎంపీఓ, పీఎస్ రాజేందర్, గోవింద్‌రావు, విఠల్, శంకర్, రామకృష్ణ, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

మనూరు(నారాయణఖేడ్): ప్రభుత్వం చేపడుతున్న రెండో విడుత కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ కొంగరిజయశ్రీమోహన్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పుష్పాబాయి మోహన్‌రావు, సర్పంచ్ విఠల్‌రావు, రైతు బంధు కన్వీనర్ జనార్దన్‌రెడ్డి, వైద్యాధికారి రవి తదితరులు పాల్గొన్నారు.

జహీరాబాద్: కంటి వెలుగు పేదలకు వరం లాంటిదని ఎమ్మెల్యే కె.మాణిక్‌రావు అన్నారు. జహీరాబాద్ పట్టణంలోని మాణిక్‌ప్రభువీధి, 17వ వార్డు, హోతి(బి) గ్రామంలో కంటి వెలుగు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్‌రావు మాట్లాడుతూ కంటి జబ్బులతో, కంటి చూపు లేకపోవడం, చూపు తగ్గడంతో కంటి అద్దాలు లేకపోవడం వల్ల పేదలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి గాయత్రిదేవి, ఆర్డీఓ రమేష్‌బాబు, జెడ్పీ సీఈఓ ఎల్లయ్య, ఆత్మ చైర్మన్ పెంటారెడ్డి, మాజీ కౌన్సిలర్ కండెం సుజాత, బీఆర్ఎస్ నాయకులు జి.గుండప్ప, మంకాల్ సుభాష్, ముత్యాల చందు, ఎంజి.రాములు, మొహియొద్దీన్, వైజ్యనాథ్ పాల్గొన్నారు.

నారాయణఖేడ్: కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలని జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్, ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డిలు కోరారు. నిజాంపేట్, చాంద్‌ఖాన్‌పల్లిలో కంటి వెలుగును వారు ప్రారంభించారు. వైద్య పరీక్షలు నిర్వహించి కళ్లద్దాలను పంపిణీ చేశారు. డీపీఓ సురేష్ మోహన్, మున్సిపల్ చైర్‌పర్సన్ రుబీనా నజీబ్, వైస్ చైర్మన్ పరశురాం, కౌన్సిలర్ కవిత విఠల్, జెడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్‌నాయక్, మండల అధ్యక్షురాలు చాందీబాయి చౌహాన్, ఉపాధ్యక్షుడు సాయిరెడ్డి, నిజాంపేట్ సర్పంచ్ జగదీశ్వరాచారి, రమేష్ చౌహాన్, ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఝరాసంగం(జహీరాబాద్): ప్రభుత్వం అంధత్వాన్ని నిర్మూలించేందుకు చేపట్టిన కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని సీడీసీ చైర్మెన్ ఉమాకాంత్ పాటిల్ సూచించారు. మండల ప్రత్యేకాధికారి జయదేవ్, సర్పంచ్ జగదీశ్వర్, ఎంపీటీసీ సభ్యురాలు రజనిప్రియసంతోష్‌పాటిల్, మండల వైద్యాధికారి డాక్టర్ రమ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సుజాత, ఎస్‌ఐ రాజేందర్‌రెడ్డి, ఏపీఎం బాలక్రిష్ణ, నాయకులు నర్సింలు, సంతోష్‌కుమార్‌పాటిల్, ఎజాజ్‌బాబా, సంగమేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

కంది(సంగారెడ్డి): కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ సరళ పుల్లారెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విజయ లక్ష్మి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరిరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, మండల వైద్యాధికారి డాక్టర్ ఉషారాణి, హెచ్ఈఓ సనాయుల్లా, ఈఓ విద్యాధర్ గౌడ్, సర్పంచ్ విమలా వీరేశం, బందెమ్మ మొగులయ్య, తదితరులు పాల్గొన్నారు.



నారాయణఖేడ్: కంటి పరీక్ష చేయించుకుంటున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి



జహీరాబాద్: అద్దాలు అందజేస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు



జోగిపేట(అందోల్): కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్

మునిపల్లి(అందోల్): కంటివెలుగు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ శైలజా శివశంకర్, జెడ్పీటీసీ మీనాక్షి సాయికుమార్‌లు మండల ప్రజలను కోరారు. అంతారం సర్పంచ్ శంకర్, పొల్కంపల్లి సర్పంచ్ శివప్పగారి నాగమణి పాల్గొన్నారు.

జిన్నారం(పటాన్‌చెరు): పేదలకు కంటి వెలుగు వరంగా నిలిచిందని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అన్నారు. జిన్నారం, బొల్లారం, గుమ్మడిదల, కానుకుంటలో కంటి వెలుగును ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు ప్రవీణ, రవీందర్‌గౌడ్, జెడ్పీటీసీ సభ్యుడు కుమార్‌గౌడ్ పాల్గొన్నారు.



జిన్నారం(పటాన్‌చెరు): బొల్లారంలో కళ్లద్దాలను అందిస్తున్న ఎమ్మెల్యే



న్యాల్‌కల్(జహీరాబాద్): రుక్మాపూర్‌లో పరిశీలిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్ఓ



కంది(సంగారెడ్డి): కంటి అద్దాలను అందజేస్తున్న ఎంపీపీ సరళ పుల్లారెడ్డి



మనూరు(నారాయణఖేడ్): కంటి వెలుగు ప్రారంభిస్తున్న దృశ్యం

విద్యాభివృద్ధికి కృషి

ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నారాయణఖేడ్: ప్రభుత్వం విద్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి తెలిపారు. ర్యాకల్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో నూతన నిర్మాణాలు, పలు అభివృద్ధి పనులకు రూ.34.50లక్షలు మంజూరయ్యాయన్నారు. గురువారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడారు. పాఠశాలకు ప్రత్యేక దృష్టితో నిధులు మంజూరు చేయడంపట్ల విద్యార్థులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్‌నాయక్, ఎంపీపీ కర్ర చాందీబాయి చౌహాన్, హెచ్‌ఎం చంద్రశేఖర్, నాయకులు సాయాగౌడ్, అంజయ్య, భూమయ్య, అంజాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనాలు అందించాలి

సీఐటీయూ నాయకులు చిరంజీవి



ఆర్డీఓ అంబదాస్ రాజేశ్వర్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న కార్మికులు

నారాయణఖేడ్: కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, డైలీవేజ్ కార్మికులకు రూ.21వేల కనీస వేతనం అందజేయాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని సీఐటీయూ నాయకులు చిరంజీవి డిమాండ్ చేశారు. నారాయణఖేడ్ ఆర్డీఓ అంబదాస్ రాజేశ్వర్‌కు గురువారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాస్టళ్లలో రాత్రింబవళ్లు పనిచేస్తున్న కార్మికులు కనీసవేతనాలు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. అంబుజీ రమేష్, రాఖీ, మల్లేష్, మచ్చేందర్, హరిసింగ్, లక్ష్మి, శారద, శాంతాబాయి, కాంతమ్మ పాల్గొన్నారు.

జహీరాబాద్ టౌన్: కనీస వేతనం రూ.21వేలు చెల్లించాలని హాస్టల్ కార్మికులు గురువారం ఆర్డీఓ కార్యాలయం వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి మహిపాల్ మాట్లాడుతూ వసతి గృహాల్లో పనిచేస్తున్న కార్మికుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంభిస్తుందన్నారు. ఆర్డీఓ కార్యాలయ అధికారిణికి వినతి పత్రం అందచేశారు. ఈ నిరసనలో కార్మికులు గోపాల్, రాజు, కృష్ణ పాల్గొన్నారు.

నిరుపేదలకు వరం



పటాన్‌చెరు: అమీన్‌పూర్‌లో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

పటాన్‌చెరు: నిరుపేదలకు కంటి వెలుగు వరమని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.

కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, డీఆర్‌పీఏ పీడీ శ్రీనివాసరావు, కంటి వెలుగు నూడల్ అధికారి డాక్టర్ మనోహర్ రెడ్డి, బల్దియా డిప్యూటీ కమిషనర్ బాలయ్య, మాజీ జెడ్పీటీసీ జైపాల్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అఫ్జల్, తదితరులు పాల్గొన్నారు.

పటాన్‌చెరు మండల పరిధిలో:

ఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, జెడ్పీటీసీ సుప్రజా వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాండు, సీనియర్ నాయకులు దశరథ రెడ్డి, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలో:

మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, కమిషనర్ సుజాత, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. అమీన్‌పూర్ మండల పరిధిలోని సుల్తాన్పూర్‌లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దేవానందం, జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, ఎంపీడీ మల్లీశ్వర్, సీనియర్ నాయకులు రాజు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధే లక్ష్యంగా సంక్షేమ కార్యక్రమాలు అమలు

రామచంద్రాపురం(పటాన్‌చెరు): అభివృద్ధే లక్ష్యంగా సీఎం కేసీఆర్ సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. రామచంద్రాపురం, భారతినగర్ డివిజన్, తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో కంటి వెలుగు పరీక్ష కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం పట్ల కేసీఆర్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బూరుగడ్డ పుష్ప నగేష్, వెన్నవరం సింధు ఆదర్శ్ రెడ్డి, తెల్లాపూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ మల్లెపల్లి లలితా సోమిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు గౌడ్, జీహెచ్ఎంసీ రామచంద్రాపురం సర్కిల్ ఉప కమిషనర్ బాలయ్య, తెల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

సంగారెడ్డి టౌన్ : కంటి వెలుగును ప్రతి ఒక్కరు సద్వినియోగించుకోవాలని సంగారెడ్డి ఎంపీడీఓ రవీందర్ అన్నారు. మొత్తం 128 పరీక్షలు నిర్వహించామని ఎంఓ అర్చన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సందీప్ రెడ్డి, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పటిష్టంగా కంటి వెలుగు

– ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి



కల్హేర్(నారాయణఖేడ్): సిర్గాపూర్‌లో కంటి అద్దాలు తొడుగుతున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

కల్హేర్(నారాయణఖేడ్): కంటి వెలుగు పటిష్టంగా చేపట్టాలని ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి సూచించారు. కల్హేర్ మండలం ఖానాపూర్(కె), సిర్గాపూర్ మండల కేంద్రంలో కంటి వెలుగు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నర్సింహారావు, ఎంపీపీలు గుర్రపు సుశీల అంజయ్య, మహిపాల్‌రెడ్డి, జెడ్పీటీసీ రాఘవరెడ్డి, ఎంపీడీఓలు సంగ్రామ్, సుజాత పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి

శివ్వంపేట(నర్సాపూర్): యువత క్రీడల్లో రాణించాలని జెడ్పీ కో ఆప్షన్ మన్సూర్, నర్సాపూర్ ఆత్మ కమిటీ చైర్మన్ గౌరె వెంకట్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ చింతల వెంకట్‌రామిరెడ్డి అన్నారు. నర్సాపూర్‌లో దివంగత లక్ష్మారెడ్డి జయంతి సందర్భంగా నిర్వహించిన వాలీబాల్ పోటీల్లో ప్రతిభ చూపిన గుండ్లపల్లికి చెందిన జట్టుకు కోఆప్షన్ సభ్యుడు మన్సూర్ రూ.10 వేలు, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రామిరెడ్డి రూ.10వేలు, ఆత్మకమిటీ చైర్మన్ వెంకట్‌రెడ్డి రూ.5వేల నగదు అందజేశారు.

సంక్షిప్త వార్తలు

◆ **ఖేడ్ డిపోనకు రూ.14.47లక్షల ఆదాయం**

నారాయణఖేడ్: ఖేడ్ ఆర్టీసీ డిపోకు సంక్రాంతి సందర్భంగా రూ.14.47లక్షల ఆదాయం సమకూరిందని డిపో మేనేజరు మల్లేశయ్య తెలిపారు. డిపో ఉద్యోగులు, సిబ్బంది సహకారంతోనే రికార్డుస్థాయిలో ఆదాయం సమకూరిందని పేర్కొన్నారు.

◆ **నేడు వైద్య శిబిరం**

నారాయణఖేడ్: పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర టాకీసు సమీపంలోని మంచినీటిట్యాంకు వద్ద శుక్రవారం ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు మన ఊరు.. మన డాక్టర్ పేరిట టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపీ సురేశ్ షెట్కార్ సౌజన్యంతో ఉచిత పిల్లల వైద్యశిబిరాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పిల్లల వైద్యనిపుణురాలు డా.గిరిజ షెట్కార్ వైద్యపరీక్షలు నిర్వహిస్తారని చెప్పారు.

◆ **17 మందికి కోవిడ్ ర్యాపిడ్ టెస్టులు**

పటాన్‌చెరు టౌన్: పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కరోనా నిర్ధారణ పరీక్షలు కొనసాగుతున్నాయి. గురువారం 17 మందికి కోవిడ్ ర్యాపిడ్ టెస్టులు నిర్వహించగా అందులో అందరికీ నెగెటివ్ వచ్చినట్లు వైద్య సిబ్బంది మనోహర్ తెలిపారు.

◆ **ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి**

పటాన్‌చెరు టౌన్: ఉచిత శిక్షణను సద్వినియోగించుకోవాలని సొసైటీ ఫర్ ఎకనామిక్ డెవలప్‌మెంట్ అధ్యక్షుడు క్రాంతి అన్నారు. ఈ సందర్భంగా గురువారం పటాన్‌చెరు పాశమైలారం గ్రామ పంచాయతీలో సొసైటీ ఫర్ ఎకనామిక్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో జెకె ఫెన్నర్ ఇండియా సహకారంతో కొనసాగుతున్న టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్ శిక్షణ తరగతులను మహిళలు సద్వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాశమైలారం సర్పంచ్ పోచయ్య, ఉపసర్పంచ్ కృష్ణ యాదవ్, ఎంపీటీసీ సరిత, జెకె ఫెన్నర్ హెచ్ఆర్ ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

◆ **23న రక్తదాన శిబిరం**

నారాయణఖేడ్: పట్టణంలోని ఏఎస్‌నగర్ కాలనీలో 23న ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2గంటలకు జియోలైఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మన వ్యవసాయం- నారాయణఖేడ్ పేరిట రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తారని నిర్వాహకులు తెలిపారు.

◆ **నేడు హిందూధర్మ జాగృతి మహాసభ**

నారాయణఖేడ్: పట్టణ శివారులోని శ్రీ బసవమంటపంలో శుక్రవారం ఉదయం 10.50గంటలకు సనాతన హిందూధర్మ జాగృతి మహాసభ నిర్వహిస్తారని హిందూధర్మ జాగృతి రాష్ట్ర అధ్యక్షుడు నాగభూషణంస్వామి తెలిపారు. ముఖ్య అతిథులుగా ప్రముఖ వక్తలు శివకుమార్ స్వామి, సంతోష్ స్వామి, రాజుస్వామి, రామేశ్వర్‌స్వామి, డా.శివకుమార్‌స్వామి హాజరవుతారని పేర్కొన్నారు.

◆ **'పెండింగ్ స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలి'**

జహీరాబాద్ టౌన్: పెండింగ్ స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రమేష్ కోరారు. గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంతో మంది పేద విద్యార్థులు స్కాలర్‌షిప్‌పై ఆధారపడ్డారని గుర్తు చేశారు. దీంతో సకాలంలో స్కాలర్‌షిప్‌లు రాకా వారు అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ నాయకులు దుర్గప్రసాద్, మల్లేష్, చంద్రవర్ధన్, అతిక్, శివకుమార్, శ్రీకాంత్‌లు పాల్గొన్నారు.

◆ **వ్యాపారస్తుడు నాగరాజుకు ఐఓసీ అందజేత**

జోగిపేట(అందోల్): వ్యాపారస్తుడు నాగరాజుకు గురువారం ఎమ్మెల్యే క్రాంతికిరణ్ ఐఓసీ అందజేశారు. పట్టణానికి చెందిన నాగరాజు గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడనే విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే క్రాంతికిరణ్ మెరుగైన వైద్యం కోసం రూ.1.50 లక్షల ఐఓసీని మంజూరు చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జి.మల్లయ్య, మాజీ ఎంపీపీ అధ్యక్షుడు రామాగౌడ్, మాజీ కౌన్సిలర్ లక్ష్మణ్‌లు పాల్గొన్నారు.

◆ **సిద్దేశ్వర ఆలయంలో అమావాస్య పూజలు**

జహీరాబాద్ టౌన్: అల్గోల్ రోడ్డులోని శ్రీసిద్దేశ్వర స్వామి ఆలయంలో 21న అమావాస్య పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈఓ మోహన్‌రెడ్డి తెలిపారు. ఉదయం 5 గంటలకు స్వామి వారికి రుద్రాభిషేకం, 6 గంటలకు శనేశ్వర స్వామికి తైలాభిషేకం నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

◆ **రుణాలను సకాలంలో చెల్లించాలి**

రామాయంపేట(మెదక్): సహకార సంఘం నుంచి రుణాలు పొందిన రైతులు సకాలంలో వాటిని చెల్లించాలని సహకార సంఘం చైర్మన్ బాదె చంద్రం అన్నారు. గురువారం నిజాంపేట మండలం బచ్చురాజ్‌పల్లికి చెందిన రైతు రమావత్ పుల్యానాయక్‌కు కోళ్లఫారం నిర్మాణం కోసం మంజూరైన రూ.13.50 లక్షల చెక్కును ఆయన అందించారు. సంఘం నుంచి ఎల్‌టీ లోన్‌కింద రైతులకు రుణాలిస్తున్నామని అన్నారు. డైరెక్టర్లు లక్ష్మి, లక్ష్మారెడ్డి, వెంకటస్వామిగౌడ్ పాల్గొన్నారు.

◆ **మాఘ అమావాస్యకు ఏర్పాట్లు**

పెద్దశంకరంపేట(మెదక్): మండలంలోని కొప్పోల్ ఉమాసంగమేశ్వర ఆలయంలో ఈ నెల 21 శనివారం మాఘ అమావాస్య సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు గురువారం తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల కోసం ఆలయ ఆవరణలోని పూజలకు సిద్ధం చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

405 మందికి పరీక్షలు



కోహీర్(జహీరాబాద్): కంటివెలుగు ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



కోహీర్(జహీరాబాద్): చింతల్‌ఘాట్‌లో కళ్లద్దాల పంపిణీ

కోహీర్(జహీరాబాద్): ఆయా గ్రామాలలో 405 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. 104 మందికి రీడింగ్ గ్లాసెస్ అందచేశారు. 26 మందికి శస్త్రచికిత్సల అవసరమన్నారు. 72 మందికి కళ్లద్దాల తయారీ నిమిత్తం గుర్తించారు. ఎంపీపీ మాధవి, జెడ్పీటీసీ రాందాస్, సర్పంచులు జ్యోతి రామలింగారెడ్డి, అతియా జావేద్, ఎంపీటీసీ మల్లన్నపాటిల్, కోఆర్డినేటర్ డాక్టర్ భాస్కర్, డాక్టర్లు మనోజరెడ్డి, డాక్టర్ నవీన్‌కుమార్, ఎంపీడీఓ సుజాతనాయక్, ఎస్‌కే జావేద్, మోయిసిన్, అన్నన్ జావేద్, సావుద్ సంపత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జోగిపేట(అందోల్): పట్టణంలో కంటి వెలుగులో భాగంగా మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన శిబిరాన్ని మున్సిపల్ చైర్మన్ జి.మల్లయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవిబాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రవీణ్ కుమార్, ఎంపీడీఓ సత్యనారాయణ, మాజీ మార్కెట్ చైర్మన్ నారాయణ, ఎంపీపీ అధ్యక్షుడు బాలయ్య, నేరడిగుంట సర్పంచ్, కౌన్సిలర్లు శంకర్, చందర్ నాయక్, దుర్గేష్, షకీల్, గాజుల అనిల్, రవీందర్‌గౌడ్, మెప్మా అధికారి బిక్షపతి పాల్గొన్నారు.